ఆగస్టు . 2013 వెల : రూ.10/-

విశాఖ

# సంస్కృతి

తెలుగు మాసపత్రిక



RNI No.APTEL/2012/42810 POSTAL REGISTERED No.VSP-189 / 2013 - 2015

# విశాఖ సంస్కృతి

## తెలుగు మాసపత్రిక

సంపుటి : 2 సంచిక : 1 పేజీలు : 60 వెల : రూ.10/-

డో.నెం.53-20-16/2, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం - 13

ఫోన్ నెం.9603076777, Email : visakhasamskruthi2012@gmail.com

## విషయ సూచిక

ముఖచిత్రం ప్రవల్లిక నారాయణ్

సంపాదకీయం 2

**ప్రత్యేకం**

వర్ధిల్లుమా విశాఖ సంస్కృతీ సత్యప్రసాద్ 4

తెలుగుతల్లి ప్రజాకవి వంగపండు 5

తెలుగు త్రిమూర్తులు జి.లీలావరప్రసాద్ 6

దస్తూరీ దర్శనం మధునాపంతుల సుభాకర్ 37

**సీరియల్స్**

రామాయణం శ్రీరమణ 10

మూగవాని పిల్లనగ్రోవి డాక్టర్ కేశవరెడ్డి 12

మధుర సమీరం ఐ.ఎస్.స్రవంతి 15

**ఫీచర్స్**

తల్లిదండ్రుల మరణం మల్లాది 17

మూమెంట్స్ చంద్రశేఖర్ ఆజాద్ 19

విశాఖ సంతకం నాగసూరి వేణుగోపాల్ 21

పెన్నానది ఆర్.వి.రమణమూర్తి 23

భూమి బాగోతం రాజేంద్రబాబు 27

**కథలు**

గురివింద మంజరి 30

ఆడపిల్ల తల్లి చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి 33

దాహం ఎం.వి.వి.సత్యనారాయణ 36

**కవితలు**

నా సేవలిక లేవు బి.గోవర్ధనరావు 41

పువ్వూ.. నేను ఎల్.ఆర్.స్వామి 42

అమ్మముద్రలు త్రినాథరావు 42

జీవనలిపి డాక్టర్ ఎస్.రఘు 44

ఆడజన్మకిదేనా కైవల్యం - పి.కె.జయలక్ష్మి 45

విశాఖ లేఖ జె.బాపురెడ్డి 46

**అవీ.. ఇవీ..**

పావ్వంద పేరడీలు డాక్టర్ కె.జి.వేణు 48

హాస్యవల్లరి మేడా మస్తాన్‌రెడ్డి 50

అను..వాదం జగద్ధాత్రి 51

అను'గ్రహం' రవిశ్రీనివాస్ 55

మధురస్మృతులు 57

పదకేళి 60

# తెలుగు తల్లి

వందనమే - తెలుగుతల్లి
నీ కొందనమే.
భళి భళె - తల్లివి
బంగారమ్మవు
ఊరు పండుగుల
పోలేరమ్మవు
పేరేదైనా అందరి - అమ్మవు
- వందనమే-

నీ ఊరు పండగలు - ఏవి
నీ అక్కల పాటలు - ఏవి
నీ చెక్క - భజనలు - ఏవి
నీ - బాగోతాలు - ఏవి
నీ - భామ - కలాపాలు - లేవి
కానకుండ - జేసే
నీ జానపదుల - కళలు
ఇంటిల - బెట్టేరే -
ఇంగ్లీసు - దొరల కళలు
కళ్లు తెరచి - కాపాడవె - తల్లీ
పల్లెటూరు - మా పాటలు - మళ్లీ
- వందనమే-

నీ సోడి - సక్కులు - ఏవి
నీ - కోడి - కూరలు - ఏవి
నీ - కందుల - గారెలు - ఏవి
నీ - పెసర - బూరెలు - ఏవి
నీ - ఊదల జావ -
సాదల - గెంజీ-
ఊడ గొట్టి - నారే
నీ ఉలవ - కట్టు బువ్వ
ఉడక బెట్టినారే-
హొటేలు - తిండి కవ్వ -
పోరు - జేసి - అందివ్వవె - తల్లి

మా అవ్వలు - వండిన -
వూదల బువ్వా
- వందనమే-
నీ లేగ దూడలు -ఏవి
నీ ఆల - పొదుగులు -ఏవి
నీ కవ్వం - కుండలు - ఏవి
నీ సల్ది - మూడీలు - ఏవి
నీ పప్పూ - బెల్లం -
పరమాణాలు -
తిరగ -దోసి - నారే
నీ అమృతాల - కుండ
తిన - మని - బెట్టేరే
"టీ' టిఫినీ లా - బోండా -
శివమై - టిఫినీ -
సిదగ - గొట్టవే
నీ సల్ల కుండ -
సల్దన్న - మెట్టవే-
- వందనమే-

నీ గానుగాడీలు - ఏవి
నీ - ఈల - పాటలు ఏవి
నీ - కీకాటాటలు - ఏవి
నీ కోతి - కొమ్మలు - ఏవి
నీ తాతల - తండ్రుల
సెర్రాటాడీలు -
మూల - బెట్టినారే
నీ తెడ్డూ - బిల్లాటా
ముందలెట్టి - నారే-
ఆ మూడు - కొయ్యలాటా
మన - జాతి - ఆటలను
జేతర - జేసి
జగతిలో - పేరు నిలబెట్టమ్మా
- వందనమే-






వంగపండు ప్రసాదరావు
సెల్: 9441305889

ఈ తెలుగు త్రిమూర్తులు..

# బహుభాషా కోవిదులు!

డాక్టర్ జి.లీలావరప్రసాద్
సెల్: 9347485223

చారిత్రాత్మకంగానూ, సాంస్కృతి పరంగానూ, భౌగోళికంగానూ తెలుగు ప్రాంతం ఒక త్రిలింగదేశంగా పరిగణించబడుతోంది. ఎందరో పోరాటయోధులు, మహనీయులు, చరితార్థులు, రాజకీయ, కళా, సాహితీవేత్తలు ఈ ప్రాంతాల్లో పుట్టి తెలుగును భాషా, ప్రాంత, సాహితీ పరంగా ఒక విశిష్టతను తీసుకువచ్చి త్రిలింగ ప్రాంతాల మధ్య వారధిగా, తెలుగు భాషా ఔన్నత్యానికి సారధిగా నిలిచారు. అటువంటి వారిలో ప్రాచీన కాలంలో ఎందరో కవులు, రచయితలు, సాహితీవేత్తలు ఉన్నారు. వారంతా చిరస్మరణీయులు, ఆదర్శనీయులు. ఆధునిక కాలం వరకూ తీసుకుంటే తెలుగు నాట, ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల మధ్య వారధిగానూ, తెలుగు భాషకు ఆభరణాలుగానూ సాహితీ సంపదకు ఒక నిలువెత్తు శిఖరాలగానూ నిలిచిన ముగ్గురు తెలుగు సాహితీవేత్తలను స్మరించుకోవచ్చు. బహుభాషా కోవిదులుగానూ, తెలుగు వారి సాహితీ వెలుగుగానూ కొనియాడబడిన ఆచార్య రోణంకి అప్పలస్వామి, పుట్టపర్తి నారాయణాచార్యులు, పి.వి.నరసింహారావులు ఈ కోవకు చెందుతారు.



# పి.వి.నరసింహారావు



**భా**రత మాజీ ప్రధానిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా, రాజకీయ అపరచాణుక్యుడిగా ఖ్యాతిగాంచిన పాములపర్తి వెంకట నరసింహారావు (పి.వి.నరసింహారావు) అంతకంటే గొప్ప సాహితీవేత్తగానూ, బహు భాషాకోవిదుడిగాను విశిష్టత పొంది తెలుగు భాష ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. తెలంగాణలోని వరంగల్ జిల్లా నర్సంపేట మండలం లక్నేపల్లి పల్లెలో 1921 జూన్ 21న జన్మించిన పీవీ, తర్వాత కాలంలో కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లిలో వంగర గ్రామానికి దత్తపుత్రుడిగా మారారు. ఉస్మానియా, నాగపూర్ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యనొంది స్వాతంత్ర్యోద్యమంలోనూ కాంగ్రెస్ పార్టీలోనూ హైదరాబాద్ విముక్తి పోరాటంలోనూ చురుగ్గా పాల్గొన్నారు. 1957లో కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొంది, తర్వాత ఇక్కడి నుంచే నాలుగుసార్లు ఎన్నికలు రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆరుసార్లు లోక్‌సభ సభ్యునిగా గెలిచి కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా వ్యవహరించారు. రాజకీయ చాణుక్యునిగా, ఆర్థిక సంస్కరణల పితామహునిగా, న్యాయవాదిగా అందరికీ సుపరిచితుడయిన పీవీలో గొప్ప రచయిత, అనువాదకుడు, సాహితీవేత్త ఉన్నారు. రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉన్నా తన సాహితీవ్యాసంగాన్ని ఎన్నడూ విడవలేదు. పలు భాషలను, అందులోని సాహితీ అంశాలను అధ్యయనం చేశారు. జ్ఞానపీఠ్ అవార్డు పొందిన తొలి తెలుగు కవి విశ్వనాథ సత్యనారాయణ తెలుగులో రాసిన 'వేయి పడగలు'ను 'సహస్రఫణ్' పేరుతో హిందీలోకి అనువదించి తెలుగు వారి సత్తాను చాటారు. ఈ గ్రంథానికి పీవీకి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

ఒక అబల జీవితాన్ని ప్రతిబింబిస్తూ మరాఠీ భాషలో వచ్చిన 'పన్‌లక్షత్‌కోన్‌ఘతో'ను తెలుగులోకి అనువదించి మరాఠీ భాషపై తనకు గల పట్టును నిరూపించారు. ఆయన ఆత్మకథను 'ఇన్‌సైడర్' పేరుతో వెలువరించారు. తెలుగులో దీన్ని 'లోపలి మనిషి' పేరిట విడుదల చేయగా పలు ప్రాంతీయ భాషల్లోనూ దీన్ని అనువదించారు. ప్రముఖ రచయిత్రి జయప్రభ కవిత్వాన్ని ఆంగ్లంలోకి అనువదించారు పీవీ. ఇవేగాక ఎన్నో పత్రికలకు వ్యాసాలు, రచనలు చేశారు.

తన రాజకీయ జీవితాన్ని పాత్రికేయునిగా ప్రారంభించిన పీవీ నరసింహారావు 'కాకతీయ' అనే పత్రికను 1950 కాలంలో నడిపారు. బహుభాషా పండితుడిగా ఖ్యాతిగాంచిన పీవీ, 17 భాషల్లో అనర్గళంగా మాట్లాడిన సొంతం చేసుకున్నారు. ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో హిందీలో ధారాళంగా ప్రసంగించి భారతదేశ రాజభాష విశిష్టతను విశ్వవ్యాప్తం చేశారు మన తెలుగు పీవీ. 1983 అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో స్పానిష్‌లో మాట్లాడి నాటి క్యూబా అధ్యక్షుడు ఫీడెల్ కాస్ట్రోనే అబ్బురపరిచారు. సంస్కృతం, తమిళం, కన్నడం, ఒడియా, కొంకణి, గుజరాతీ, బెంగాలీ తదితర భాషల్లో మంచి ప్రావీణ్యం పీవీ సొంతం. తెలుగు సాహితీ వెలుగుగా, త్రిలింగ ప్రాంత విశిష్ట పండితునిగా, బహుభాషావేత్తగా ఖ్యాతినొందిన పీవీ తన 83వ ఏట న్యూఢిల్లీలో 2004 డిసెంబర్ 23న తుదిశ్వాస విడిచారు.

# పుట్టపర్తి నారాయణాచార్యులు



**శ**తాధిక గ్రంథకర్త, విశిష్టకవి, వాగ్గేయకారుడు అయిన పుట్టపర్తి నారాయణాచార్యులు తెలుగు వారు కావడం ఎంతో గర్వకారణం. 1914 మార్చి 28న అనంతపురం జిల్లా పెనుగొండ సమీపంలోని చియ్యేరు గ్రామంలో జన్మించిన నారాయణాచార్యులు 'విద్వాన్' పరీక్షకు హాజరయినపుడు తను అంతకుముందు 14 ఏళ్ల వయసులో రాసిన 'పెనుగొండ లక్ష్మి' అనే పద్యకావ్యం పాఠ్యగ్రంథంగా ఎదురపడడం ఆయనలో సాహితీ ప్రతిభకు కొలమానంగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాత సంస్కృతం, కన్నడం, మలయాళం, తమిళం, గుజరాతీ, హిందీ, మరాఠీ, బెంగాలీ, పార్శీ, ఫ్రెంచ్, ఆంగ్ల భాషలను ఔపాసన పట్టారు పుట్టపర్తి. శివతాండవం, శ్రీనివాస ప్రబంధం, షాజీ, తెలుగు తీరాలు, మేఘదూతము, సాక్షాత్కారము, అగ్నివీణ వంటి 100కు పైగా గ్రంథాలను తెలుగు భాషలో

రచించారు. సుమారు 14 భాషల్లో పాండిత్యం సంపాదించుకున్నారు. రచయితగాను, సాహితీ విమర్శకునిగానే కాకుండా మంచి వాగ్గేయకారునిగా, అనువాదకునిగా, వ్యాఖ్యాతగా, అవధానిగా తెలుగు సాహితీ క్షేత్రంలో విశేష ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శించారు నారాయణాచార్యులు. వివిధ భాషలు కేవలం చదవడం, మాట్లాడటం కోసమో నేర్చుకోలేదు. అందులో సాహితీ అంశాలు అధ్యయనం, ఉత్తమ అనువాదం చేసేందుకు ఆసక్తి చూపేవారు. 'లీవ్స్ ఇన్ ద వరల్డ్' అనేది ఆయన ఆంగ్లంలో వెలువరించిన కవితా సంకలనం పేరు. 'భక్తచేగాథే' అనేది ఆయన మరాఠీ భాషలో వెలువరించిన పుస్తకం. విశ్వనాథ సత్యనారాయణ గారి 'ఏకవీర' నవలను మలయాళంలోకి పుట్టపర్తివారు అనువాదం చేసిన విషయం చాలా మందికి తెలియని అంశం. 'శివసహస్రం' ఆయన సంస్కృత గ్రంథం పేరు.

శతాధిక గ్రంథకర్త అయిన నారాయణాచార్యులు మానసిక సంతృప్తి చెందక కాలినడకన బెనారస్, హరిద్వార్, హిమాలయాలు, రుషీకేశ్ వంటి క్షేత్రాలను కొన్నాళ్లపాటు పర్యటించి అక్కడి సాధువులచే 'సరస్వతీపుత్ర' బిరుదును పొందారు. అంతకుముందే, 1974లో భారత ప్రభుత్వంచే 'పద్మశ్రీ' పురస్కారాన్ని కేంద్ర సాహిత్య అకాడమీచే సత్కారాన్ని అందుకున్నారు. సాహితీ, భాషారంగాలకు ఆయన చేసిన విశేష కృషికి శ్రీవెంకటేశ్వర(తిరుపతి), శ్రీకృష్ణదేవరాయ(అనంతపురం) వర్సిటీలు గౌరవ డాక్టరేట్లలో సత్కరించాయి. ఈవిధంగా ఈ ముగ్గురు ప్రతిభా త్రిమూర్తులు తమ సాహితీ సేవలు, రచనలతో తెలుగు నేలను పునీతం చేశారు. బహుభాషా పాండిత్యంతో తెలుగు భాషను, అనువాద రచనతో విశ్వవ్యాప్తం చేశారు. ప్రపంచ భాషలను ఇక్కడి వారికి పరిచయం చేశారు. ఆంధ్ర దేశాన మూడు ప్రాంతాల్లో పుట్టిన వీరు తెలుగు వారికి ఎన్నటికీ తరగని, చెరగని సాహితీ సంపదని చెప్పవచ్చు.

---

# ఆచార్య రోణంకి అప్పలస్వామి



**త**న రచనలు, అనువాదాలు, బోధనలు, సాహితీ ప్రసంగాలు ద్వారా సమాజాన్ని, భాషా ప్రపంచాన్ని అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తి ఆచార్య రోణంకి అప్పలస్వామి. యూనివర్సిటీల నుంచి పీహెచ్‌డీ పట్టాలు, డాక్టరేట్లు అందుకోకున్నా విద్యార్థులు, విద్యారంగంచే ఆచార్యునిగా పిలవబడిన రోణంకి అప్పలస్వామి, శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం ఇజ్జువరం గ్రామంలో 1909 సెప్టెంబర్ 19న జన్మించారు. కాశీ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ(ఇంగ్లిష్) పట్టభద్రుడయిన అప్పలస్వామి విజయనగరం మహారాజా కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా, విభాగాధిపతిగా 30 ఏళ్ల పాటు పని చేసి విద్యాసేవ చేశారు. పదవీ విరమణ అనంతరం యూజీసీ ఎమెష్యూర్ ఆచార్యునిగా ఏయూ ఆంగ్ల శాఖలో నాలుగేళ్లు పాటు పని చేశారు. తెలుగులో పండితునిగా, ఆంగ్లంలో అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన బోధకునిగా పేరుగాంచిన ఆచార్య రోణంకి పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించి బహుభాషావేత్తగా ప్రశంసలు అందుకున్నారు. ఫ్రెంచ్, స్పానిష్, గ్రీకు, హిబ్రూ ఇటాలియన్ వంటి యూరోపియన్ బాషల్లో నిష్ణాతులయ్యారు. ఆయా భాషల్లో రచనలు, కవితలు రాసి తెలుగు వారి ఖ్యాతి పెంచారు. అల్లసాని పెద్దన, క్షేత్రయ్య అనువదించి దేశ, విదేశీ పత్రికలో ప్రచురించేలా చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ కోసం, మాకియ వెల్లీ రచన అయిన 'ప్రిన్స్' గ్రంథాన్ని నేరుగా ఇటాలియన్ భాష నుంచి తెలుగులోకి 'రాజనీతి' పేరుతో అనువాదం చేశారు. ఈ పుస్తకం అన్ని భారతీయ భాషల్లోకి విడుదల కావడం విశేషం. గురజాడ, స్వామి వివేకానంద, మిల్టన్‌లపై ఆయన ప్రసంగాలను ఆకాశవాణి జాతీయ స్థాయిలో ధారావాహికంగా ప్రసారం చేసింది. విజయనగరంలో ఉన్న రోజుల్లో 1935లో సాంగ్స్ అండ్ లిరిక్స్ పేరిట తొలి ఇంగ్లిష్ కవితా సంపుటిని వెలువరించిన రోణంకి అప్పలస్వామి తర్వాత కాలంలో పలు భాషల్లో గ్రంథాలను, పుస్తకాలను ప్రచురించారు. గ్రామ ఫోన్ ప్లేట్లు పెట్టుకొని మరి జర్మనీ, ఫ్రెంచి లాటిన్ భాషల్లో నైపుణ్యం సాధించి వాటిలో రచనా పరకాయ ప్రవేశం చేశారు. గురజాడ కలం నుంచి జాలువారిన పూర్ణమ్మ గేయాలు ఇంగ్లిష్ అనువాదం చేశారు. ప్రముఖ సాహితీవేత్త ఆరుద్ర తొలి కావ్యం 'త్వమేవాహం' రోణంకి అప్పలస్వామికి అంకితమిచ్చారు. అదేవిధంగా డాక్టర్ మానేపల్లి తొలి కవితల సంపుటి 'వెలిగించే దీపాలు' కూడా రోణంకి అప్పలస్వామి గారికి అంకితం చేసి ప్రచురించారు. ఆచార్య రోణంకి చివరి రోజుల్లో టెక్కలిలోకి తన స్వగృహాలలో గడిపి 1987 మార్చి 28న తుదిశ్వాస విడిచారు. జ్ఞానమే ఆనందంగా, ఆస్తిగా జీవించిన రోణంకి అప్పలస్వామ చేసిన రచనలు, సేకరించిన పుస్తకాలు, భద్రపరిచిన అరుదైన గ్రంథాలను ఇటీవల కాలంలో, ఆయన వారసులు విశాఖలోని పౌర గ్రంథాలయానికి సమర్పించారు. బహుభాషా కోవిదునిగా, మహా పుస్తక ప్రియునిగా ఆధునిక సాహితీ రంగాన ధ్రువతారగా నిలిచిన రోణంకి అప్పలస్వామ ఇ తెలుగు జాతికి, తెలుగు భాషకు దక్కిన ఒక ఆస్తి అని చెప్పడంతో అతిశయోక్తి లేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2035**

* * *